# యర్రగొండపాలెం నియోజక వర్గ ఇంచార్జ్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలపడానికి పోటీలు పడ్డ నాయకులు కార్యకర్తలు





ఎర్రగొండపాలెం మండల, రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్):

యర్రగొండపాలెం నియోజక వర్గ బాధ్యుడు ఎరిక్షన్ బాబు పుట్టినరోజు వేడుకలను ఆయన అనుచర గణం ఆదివారం ఘనంగా జరిపారు. యర్రగొండపాలెం పట్టణంలోని నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అంగరంగా వైభోగంగా జరిగింది ఆదివారం అయినప్పటికి పుట్టినరోజు జరుపుకున్న ఇంచార్జుకు నియోజక వర్గంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు ,నాయకులు కార్యకర్తలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపడానికి ఉదయం నుంచే పోటీలు పడ్డారు.... పలు శాఖలకు చెందిన అధికారులు నాయకులు కార్యకర్తలతో పాటు వివిధ పత్రికలలో తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రకటనలను ఇవ్వడం తెలిసిందే పత్రికలలో వచ్చిన ప్రకటనలు పార్టీ నాయకులతో పాటు అధికారులవికూడ కలిసి రావాడంతో కాసింత గందర గోళం నెలకొంది, తన పుట్టినరోజు వేడుకలకు దండలు శాలవలు వద్దని ఎరిక్షన్ బాబు వారించినప్పటికి నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మాత్రం నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున తరలి వచ్చారు. యర్రగొండ పాలెం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద యర్రగొండపాలెం పంచాయితీ తరుపున పండ్లు ఫలహారాలతో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యాక్రమంలో యర్రగొండపాలెం మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల వెంగల్ రెడ్డి తో పాటు నియోజక వర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు నాయకులు ,శ్రేణులు పాల్గొన్నారు

# గ్రామ కమిటీ ఎన్నికల రచ్చబండ కార్యక్రమం

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు గ్రామ కమిటీల ఎన్నిక రచ్చబండ కార్యక్రమాన్ని పోరుమామిళ్ల మండలం గానుగపెంట గ్రామపంచాయతీ లోను మరియు. ఎస్ వెంకట రామాపురం గ్రామపంచాయతీలో కమిటీ ఎలుక లు జరిగాయి ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ సుధా మరియు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి. మండల ఉపాధ్యక్షులు చిన్ను రాజశేఖర్. మాజీ సింగిల్ విండో అధ్యక్షులు చవ్వా వెంగల్ రెడ్డి. సర్పంచ్ వీరభద్రుడు. ఎంపీటీసీ కృష్ణారెడ్డి. రెండు పంచాయతీల కన్వీనర్ పి కృష్ణారెడ్డి. డాక్టర్ మాబు ఎస్వి రామాపురం సర్పంచ్ బాలయ్య.మాజీ సర్పంచులు సంటయ్య. చిన్న గురయ్యా. రామ లక్ష్మయ్య కె పెద్ద సుబ్బయ్య. ఇంకా వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా. ఎమ్మెల్యే సుధా. నాగార్జున రెడ్డి. మాట్లాడుతూ జగనన్న ఆదేశాల మేరకు గ్రామ కమిటీలను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోవాలని. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి సముచిత స్థానం కల్పిస్తామని ప్రతి ఒక్కరు కూడా ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి అవినీతి అక్రమాలను ఎండగట్టాలని ఎలక్షన్లకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని. రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారని. రాష్ట్రంలో పండించిన ప్రతి రైతుకు ఏ పంటకు గిట్టుబాటు ధర లేవని రైతుల అప్పుల పాలవుతున్నారని గతంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు. ఆర్ బి కే లు ద్వారా ఎరువులు విత్తనాలు. గిట్టుబాటు ధరలు లేకపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసేదని.ఇప్పుడు ఆ పరిస్థితి లేదని ప్రతి రంగంలోనూ ఈ ప్రభుత్వం లో. అందరికీ అన్యాయం జరుగుచున్నదని ఇప్పుడు ప్రజలందరికీ అర్థమవుతుందని. కావున ఇప్పుడు మళ్లీ జగనన్నే రావాలని కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వారు అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ అఖండ విజయం లక్ష్యంగా ఎమ్మెల్యే కాలవ స్పష్టీకరణ

కనేకల్ మండల, విలేఖరి మాల్యం కిరణ్ కుమార్ (శుభోదయం న్యూస్):



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు పోటీచేసిన అన్ని స్థానాల్లో అఖండ మెజారిటీ సాధించేందుకు కలిసికట్టుగా పనిచేద్దామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పార్టీ కార్యకర్తలకు సూచించారు. కనేకల్లు మండలం హనకనహాల్ గ్రామంలో ఏర్పాటుచేసిన సిసి రోడ్ ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ ఐదేళ్ల జగన్ ప్రభుత్వం విధ్వంసకర పాలనతో రాష్ట్రాన్ని దివాలా తీయించిందన్నారు. జగన్ అనే రాక్షసుడు అన్ని వ్యవస్థలను కుప్పకూలిచి పది లక్షల కోట్ల అప్పు మిగిల్చారని ధ్వజమెత్తారు. ఈ కష్టతర పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు మాత్రమే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించగలరన్న విశ్వాసంతో 2024 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి ప్రజలు అధికారాన్ని అప్పగించారన్నారు. రాష్ట్రాన్ని ఉజ్వల భవిష్యత్ దిశగా నడిపించేందుకు అప్పటి నుండే చంద్రబాబు కంకణ బుద్ధులయ్యారన్నారు. కష్టాలు ఎప్పుడు వచ్చినా ప్రజలకు ఆయన గుర్తుకు రావడం, అదే నమ్మకంతో ఆయన కూడా విరామం ఎరుగక కష్టపడి పనిచేయటం రాష్ట్ర ప్రజలు చేసుకున్న గొప్ప అదృష్టమన్నారు. రాష్ట్రంలో అసలు, సిసలైన అభివృద్ధి చంద్రబాబు ద్వారానే సాధ్యమవుతుందని మరోసారి నిరూపితం అవుతోందన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే... ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చడం ఓ చరిత్రన్నారు. సామాజిక పెన్షన్ల పెంచడంతో పాటు ప్రతినెల 1వ తేదీనే లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి ఇవ్వడం జరుగుతోందని గుర్తు చేశారు. అలాగే తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. మరో వైపు రాష్ట్ర అభివృద్ధిపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడిదారులను ఆహ్వానించి రూ.13.50 లక్షల కోట్ల పెట్టుబడులతో వివిధ రకాల పరిశ్రమల ఏర్పాటుకు సన్నాహాలు చేపట్టారన్నారు. తద్వారా లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రాష్ట్రం ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ అభివృద్ధికి ఎక్కడ లోటు రానివ్వడం లేదన్నారు. ఒక్క హనకనహాల్ గ్రామానికి వివిధ పనులకు ఈ 17 నెలల్లోనే సుమారు రూ.56.50 లక్షలు మంజూరు చేశామన్నారు. వీటితో పాటు సొల్లాపురం, బెలుగుప్ప రహదారుల మరమ్మతు, కల్వర్టుల నిర్మాణం చేపడతామన్నారు. రాష్ట్రాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దడానికి ఆయన ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రధాన మోడీ ఆశీస్సులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, మంత్రి నారా లోకేష్ మేదస్సులతో రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతం అవుతోందన్నారు. వైకాపా పాలనలో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలకు ఎన్ని ఇబ్బందులు పెట్టిన పార్టీ క్యాడర్ చెక్కుచెదరలేదన్నారు. దృఢ సంకల్పంతో వైకాపా వారిని దీటుగా ఎదిరించి పార్టీ కోసం పని చేసిన బలమైన కార్యకర్తలు ఈ గ్రామంలో ఉన్నారన్నారు. అదే విశ్వాసం, అంతే దృడ సంకల్పంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పోరాడాల్సి వస్తోందన్నారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులు అఖండ విజయం సాధించే దిశగా కలసికట్టుగా పని చేయాల్సి ఉందన్నారు. ఏప్రిల్ నుండి దశల వారీగా జరగబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి పెట్టాలని పార్టీ కార్యకర్తలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణి చేసిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు

త్రిపురాంతకం మండల, రిపోర్టర్ గుత్తా మూర్తేయ్య (శుభోదయం న్యూస్):



తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన ఆర్థిక సహాయం చెక్కులను అందచేసిన దామచర్ల జనార్దన్ రావు ఈ సందర్భముగా ఒంగోలు శాసన సభ్యులు మాట్లాడుతూ వివిధ ఆరోగ్య కారణాల రీత్యా ఆసుపత్రిలలో వైద్య సహాయం పొంది వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న వారికి కొంత ఊరటగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లబ్దిదారులకు కొంత మేర ఆర్థిక సహాయం మంజూరు చేయడం జరుగుతోందని, అందులో ఎండువారిపాలెం గ్రామానికి చెందిన పిడికిటి చెన్నయ్య 57048 రూపాయలు, గుత్తా రమాదేవి 25541 రూపాయలు, బూదాల దానమ్మ 46000 రూపాయలు ఆర్థిక సహాయం చెక్కు రూపంలో లబ్దిదారుడికి పంపిణి చేయడం జరిగినది తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న సింగల్ విండో ఛైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



చంద్రశేఖరపురం మండలం అంబవరం కొత్తపల్లి గ్రామానికి చెందిన అబ్బాయి కదీర్ మరియు గౌసియా వివాహం బెంగళూరు నగరంలో నాగవర సిఎంసి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



కార్తీక మాసాలలో కఠిన మైన నిష్ఠలతో మండల అయ్యప్ప స్వామి మాల ధరించిన అయ్యప్ప భక్తులు శబరిమల యాత్ర బయలుదేరారు మండలంలోని వడ్డీ వారి పల్లి గ్రామంలో ఆదివారం అయ్యప్ప స్వాముల మాల ధరించిన 15 మంది భక్తులు అయ్యప్ప కొండకు బయలుదేరు ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు మాట్లాడుతూ కార్తీక మాసంలో మాల ధరించి మండల పూజా అనంతరం కేరళ రాష్ట్రంలోని అయ్యప్ప స్వామి గుడికెళు _న్నామని గ్రామంలో ప్రతి ఒక్కరికి అయ్యప్ప అనుగ్రహం ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు వెంకటసుబ్బయ్య, కొండారెడ్డి, సుధాకర్ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## మాల్యాం గ్రామంలో ఇమామ్ సాబ్ దర్గా ఊరుసులో పాల్గొన్న మెట్టు విశ్వనాథ్ రెడ్డి

కనేకల్ మండల, విలేఖరి మాల్యం కిరణ్ కుమార్ (శుభోదయం న్యూస్):



కణేకల్ మండలం మాల్యాం గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే ఇమామ్ సాబ్ దర్గా ఊరుసు ఈసారి విశేషంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాయదుర్గం నియోజకవర్గ యువ నాయకుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి సాయంత్రం ప్రత్యేకంగా హాజరయ్యారు.దర్గాకు చేరుకున్న ఆయనకు మత పెద్దలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, ప్రాంతీయ ప్రజల శాంతి సౌభాగ్యం, రైతుల పంటల అభివృద్ధి, గ్రామాభివృద్ధి కోసం ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.ఊరుసు కార్యక్రమానికి స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవ వాతావరణం నెలకొంది. మండల కన్వీనర్లు, పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

